BOOK POST- PRINTED MATTER Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040
RNI APTEL /2006/17980

Published from VISAKHAPATNAM | సంపుటి : 4 | సంచిక : 21 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 జూలై 1-15 | పేజీలు : 4 | Page : I

# సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ బిల్డింగ్ శతవార్షికోత్సవముల

## 10-7-1910 - 10-7-2010

## ప్రత్యేక సంచిక




శతవార్షికోత్సవాల సందర్భాన ముఖ్య ప్రసంగీకులుగా విచ్చేస్తున్న బిషప్ డా॥ కె. ఆర్. సింగ్ గారి పేరుతో ఎగురవేసిన బెలూను విజయనగర పట్టణమంతా కనబడుతూ చూపరులను ఆకట్టుకొంటుంది. పై చిత్రం అందుకు సంబంధించినది. శత సంవత్సరాల విజయ ద్వజంగా ఇలా బెలూను ఎగురవేసిన తొలి సంఘం

**విజయనగరం సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ సంఘమేనన్నది ఉత్తరాంధ్ర క్రైస్తవుల భావన!**

## తేదీలు : 9,10,11 జూలై 2010

**అందరూ ఆహ్వానితులే**

సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ మొట్టమొదట 1875లో ప్రారంబించబడి ప్రస్తుత కట్టడం 1910లో నిర్మించబడి ఈ సంవత్సరంలో **శతవార్షిక వేడుకలు** ఈ నెల తేది. 9,10,11లలో నిర్వహిస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. మరియు ఈ ఉత్సవమునకు ఇదే మా ప్రేమ పూర్వక ఆహ్వానం. ఈ ఉత్సవములలో ముఖ్య ప్రసంగీకులుగా **బిషప్. డా. కె. ఆర్. సింగ్**, విశాఖపట్నం వారు విచ్చేయుచున్నారు.

సిమ్స్ బాప్టిస్ట్ చర్చ్ మొట్టమొదట 1875 సెప్టెంబర్ 10వ తేదీన స్థాపించబడి నాటి నుండి "తెలుగు బాప్టిస్ట్ చర్చ్" అని పిలువబడినది. ప్రప్రధముగా ఐదు కుటుంబములు మాత్రమే కలిగి పదకొండు మంది సభ్యులుండిరి. శ్రీమతి & శ్రీ సి.ఆర్. పార్కర్, శ్రీమతి & శ్రీ గిల్సు, శ్రీమతి & శ్రీ జోర్డన్, శ్రీమతి & శ్రీ పుల్లిన్‌షా, శ్రీ పాలస్, శ్రీ జోసఫ్ శాంబ్ సహోదరులు, బి. మహంతి.

సంఘస్థాపకులు, సర్జన్ మేజర్ డాక్టర్. సి.ఆర్. పార్కరు గారు. ఈ సంఘ స్థాపనకు కెనడా మిషనెరీలు డాక్టర్ జాన్ మెక్లారిన్ గారు, రెవ. డబ్లు.బి. బాగ్స్ గారు, రెవ. జి. చర్చిల్ గారు ఆహ్వానింపబడిరి. డాక్టర్ సి.ఆర్. పార్కరు గారు డీకన్ బోర్డు అధ్యక్షులుగా ఎన్నుకోబడిరి. ఆలయము అప్పటికి లేనందున డాక్టరు పార్కరు గారి యింటిలోనే ఆరాధనలు జరుగుచుండెడివి. ఆలాగున రెండు నెలలు జరిగిన తరువాత ప్రస్తుతం సి.బి.ఎమ్.యు.పి. స్కూల్ ఉన్న స్థలములోనే చిన్న పెంకుటింట్లో ఆరాధనలను నడిపించేవారు. ఆ ఇల్లు లండన్ మిషన్ వారి ప్రార్ధనా స్థలం. వారు ఈ దేశం వదిలి వెళ్లిపోయిన కారణమున ఆ ఇంటిని సి.బి. మిషన్ వారికి అమ్మివేసారు. అప్పటినుండి సి.బి. మిషన్ వారు విజయనగరంలో సువార్త సేవ ప్రారంభించారు. వారు ఆ ఇంటిని ఆదివారం ఆరాధన స్థలంగాను, మిగిలిన రోజుల్లో స్కూలు గాను

2లో...

**★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము**


(మొదటిపేజీ తరువాయి....)

వాడుకునేవారు. 1875 నవంబరు 19-22 తేదీలలో సంఘ బాధ్యతను భీమిలీ నుండి వచ్చిన రెవ. డా॥ ఆర్. సేన్‌ఫోర్డు గారికి అప్పగించిరి.

రెవ. డా॥ ఆర్. సేన్‌ఫోర్డు గారు సంఘమును దినదినాభివృద్ధిచేసి అనేకులకు బాప్తిస్మమిచ్చి సంఘాభివృద్ధికి పాటుపడిరి. రెవ. డా॥ ఆర్. సేన్‌ఫోర్డు గారు "సప్తసేవకులు" గా పిలువబడిన కెనడా మేరీటైం బాప్టిస్టు మహాసభకు చెందినవారు. ఆ సమయంలో హెచ్.సి. కోరీ దొరగారు ఉండే వారు. ఆ రోజుల్లో దొరలే పాస్టర్లుగా ఉండేవారు. లండన్ మిషన్‌వారి యొద్ద ఎవాంజిలిస్ట్‌గా పనిచేసిన బొమ్మిడి తాతయ్యను మన మిషనరీవారు సువార్తకునిగా వాడుకున్నారు. ఈ సంఘానికి అతడే తొలి పాస్టర్ అని చెప్పాలి. ఆ దినాలలో దేశీయ నాయకులలో ఎన్నదగిన వారు శ్రీమతి & శ్రీ దిద్దే సామియేలు గారు. పాస్టర్ గారి ఇళ్లు ఇప్పుడున్న స్కూలు స్థలంలో చిన్న పాకగా ఉండేది. ఆ పాకలోనే ఉంటూ ఆ ఇంట్లోనే ఆరాధనలు జరిగించెడివారు. కాలక్రమేణ ఆరాధనలకు ఆ ఇళ్లు చాలనందున వేరే చోట చర్చ్ కట్టించాలని నిర్ణయించుకొని ప్రస్తుతం మన చర్చ్ ఉన్న కాంపౌండ్, పార్స్‌నేజితో కలిపి రెవ. డా॥ ఆర్. సాన్‌ఫోర్డ్ దొరగారు విజయనగరం మహారాజుగారి వద్ద ఓవర్ సీర్‌గా పనిచేస్తున్న పద్మనాభస్వామి గారి వద్దనుండి రూ॥ 2,000/-కు కొన్నారు. ఈ కాంపౌండ్ చుట్టూ మట్టి గోడ ఉండేది. అప్పటికి ప్రస్తుతం ఇప్పుడు ఉన్న స్టేట్ బ్యాంకు లేదు. ఆ స్థలంలో రాజుగారి "కైరీతి" సత్రము ఉండేది. ప్రస్తుతం ఉన్న చర్చ్ కాంపౌండ్‌లో గేటు దగ్గర పెద్దవేప చెట్టు ఉండేది. దాని నీడలో పేదలు, కూలీలు విశ్రాంతి తీసుకునేవారు. చిన్న చిన్న దుకాణాలు పెట్టుకొని బఠాణీలు, బిళ్లలు, శెనగలు అమ్ముకునేవారు. అట్టి స్థలంలో ఆరాధనకు గాను 1882 జూలై నెలలో తాటాకులతో ప్రార్థనాశాలను నిర్మించి అందులో ఆరాధనలు నడిపించేవారు. 11 మంది సభ్యులతో ప్రారంభించబడి 1909 సం॥నకు 40 మంది వరకు సంఘం విస్తరించబడినది. అప్పుడు టి.ఎస్. సిమ్స్ దొరగారు ఆలయాన్ని కట్టుటకు (2000 డాలర్లు), 6,133 రూ॥ ఇచ్చిన విరాలంతో స్థానిక సభ్యులు, విశ్వాసులు కలిసి జూలై నెల 10వ తేదీ 1910 సం॥ నాటికి ఈ ఆలయము ప్రతిష్ఠచేసినారు. కొంతకాలం తర్వాత తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పేరును సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్‌గా నామకరణం చేయడం జరిగింది.

1985 సం॥లో డీకన్ బోర్డు అధ్యక్షులు 'సిమ్స్‌రత్న' ఆర్. నోబుల్ జాన్ (లేట్ 15-2-2010) గారి నాయకత్వంలో కట్టడం యొక్క డైమండ్ జూబ్లీ మరియు 1986 సం॥ ఫిబ్రవరి నెలలో నార్దరన్ అసోసియేన్ సెంటినరీ సెలబ్రేషన్స్ జరిపించబడినవి. ఆ కూటములలో వాక్యోపదేశకునిగా వచ్చిన రెవ. ఎ. బి. మాసిలామణి గారు " మార్గము చూపుము ఇంటికి'' అనే పాటను కూడా ఈ ఆలయములోనే రచించినారు. ప్రస్తుతం తెలుగు ఆరాధన ఉ॥ 9.00 గం. నుండి 11.00 గం.ల వరకు, ఇంగ్లీషు ఆరాధన సా॥ 6.00 గం.ల నుండి 8.00 గం.ల వరకు జరుగుచున్నవి.

తే. 13,14 మరియు 15 జూలై 2007న ఈ చర్చ్ ప్లాటినం జూబ్లీ సెలబ్రేషన్స్‌ను నిర్వహించుట జరిగినదని తెలియజేయుటకు సంతోషించుచున్నాము. మరియు ఈ వేడుకలను పురస్కరించుకొని ఒక




సావనీర్ కూడా ప్రచురించాము. అప్పటి నుండి ఈ చర్చ్ సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్‌గా పిలువబడుచున్నది మరియు జూలై 10,2009 వ సంవత్సరములో నార్తరన్ అసోసియేషన్ ఆఫ్ సి.బి.సి.యన్.సి. 125 సంవత్సరముల ప్లాటినం జూబ్లీ ముగింపోత్సవములో ముఖ్య అతిథిగా విచ్చేసిన **విజయనగరం పార్లమెంటు సభ్యురాలు డా. బొత్సా ఝాన్సీ లక్ష్మి గారి** ద్వారా శిలాఫలకం ఆవిష్కరించడం జరిగింది. మరియు ప్రస్తుత శతవార్షికోత్సవములు గత సంవత్సరం జూలై నెలలో ప్రారంభించి తేది. ఫిబ్రవరి 12,13 మరియు 14, 2010లో మా సంఘ యవ్వనస్తులు (BYJS) యూత్ కన్వెన్షన్ ఆఫ్ CBCNC ఉత్సవాలు నిర్వహించారు. అందులో సోంపేట నుండి అవనిగెడ్డ వరకు విస్తరించిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా మరియు గుంటూరు జిల్లాలో గల CBCNC సంఘ యవ్వనస్తులు పాల్గొన్నారు. ఈ వేడుకలలో **అమలాపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ జి.వి. హర్షకుమార్ గారు** ముఖ్య అతిథిగా విచ్చేసియున్నారు. మరియు గత సంవత్సరం రెవ. పురుషోత్తమ చౌదరి 205వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఆయన రచించిన ఆంధ్రక్రైస్తవ కీర్తనలపై కవిసమ్మేళనం మరియు సంగీత విభావరి, సెప్టెంబర్ 26, 2009 న నిర్వహించియున్నాము. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా శ్రీ జె. ఆర్. సుధీర్, M.Sc., L.L.B. Managing Director, A.P. State Christian Finance Corpora-



tion మరియు ముఖ్య వ్యాఖ్యాతలుగా రెవ. డా॥ రావెళ జోసఫ్ గారు (హైదరాబాద్), రెవ. బి.డి.పి. రావు గారు (రాజమండ్రి) మరియు **ఇతర సాహితీవేత్తలు** పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేసియున్నారు.

ప్రస్తుత సంఘకాపరి **రెవ. యం. జోసఫ్ ప్రకాష్** గారి అధ్యక్షతన ప్రస్తుత సంఘం దినదినాభివృద్ధి చెందుచూ ఆత్మీయంగా ఎదుగుచున్నదని తెలియజేయుటకు సంతోషించుచున్నాము. ఈ వేడుకలలో మన ప్రియతమ నాయకులు గౌరవ మంత్రి వర్యులు **శ్రీ బొత్సా సత్యన్నారాయణ గారు** ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారు. కావున తామెల్లరూ మేము తల పెట్టిన **సిమ్స్ చర్చి బిల్డింగ్ సెంటినరీ సెలబ్రేషన్స్**లో పాల్గొని దేవుని దీవెనలు పొందగోరుదురని ప్రేమ పూర్వకంగా ఆహ్వానించుచున్నాము.



**'సంఘమిత్ర' ఆర్. ఎస్. జాన్**
సెక్రటరీ
సిమ్స్ మెమోరియల్ బాప్టిస్టు చర్చి
విజయనగరం

## సిమ్స్ బాప్టిస్టు సెంటనరీ చర్చ్ శతవార్షికోత్సవములకు అభినందనలు

*ప్రభువునందు ప్రియులకు!*

నిన్నటి వర్తమానం నేటి చరిత్ర. నేటి వర్తమానం రేపటి చరిత్ర. అలాగే నేటి వర్తమాన జీవితంలో జరిగిన 'మంచి సంఘటనలు' నమోదు చేస్తే భావితరం వారిని అవి పురిగొల్పుతాయి. తద్వారా వారూ అనేక మంచి కార్యములను చేస్తారు. అదే క్రైస్తవజీవిత లక్ష్యం. అపుడే క్రైస్తవులముగా మన జీవితానికో అర్థం పరమార్థం ఉంటుంది. అలాంటి క్రైస్తవుల త్యాగఫలం మరియు సేవా జీవిత నిబద్దతకు తార్కాణమే ఈ వంద సంవత్సరాల సంఘ చరిత్ర. సంఘనాయకులు చూపిన మాదిరి ఆదర్శంగా మారినప్పుడు మాత్రమే ఇటువంటి సంఘాలు మరెన్నో వెలిసేందుకు అంకురార్పణ జరిగి నిర్మించబడి విశ్వాసులతో అలరారుతాయి. తరము వెంబడి తరము ఈ ఒరవడిని కొనసాగిస్తే లోకం సంభ్రమాశ్చర్యాలకు లోనుగాక తప్పదు. అప్పుడే మన ప్రభువైన యేసుక్రీస్తుకు మహిమ. దేవునికి మహిమ తెచ్చే కార్యక్రమాలతో సంఘాలు నిండాలి. ఆ ఫలాలు లోకులకు సాక్ష్యంగా కన్పడాలి. అదే జరిగిన నాడు దేవుని గ్రంథంలో గల ఈ వచనం నెరవేరగలదు.


★ **నా మందిరము 'సమస్తమైన అన్యజనులకు' ప్రార్థనమందిరమనబడును.**

రాబోవు కాలములో 'సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్' ప్రభువు కార్యాల్లో భాగంగా మరెంతగానో సేవా పరిచర్యలందించాలన్నదే విజయనగర క్రైస్తవుల ఆకాంక్షయే గాక నా అభీష్టం కూడాను! మునుపటి తరము వారివలే ఈ తరము సంఘనాయకులు తోటి తమ తరము వారికి మాదిరిగా ఉంటూ వారిని రాబోవు తరానికి మాదిరిగా మలచాలన్నది దేవుని చిత్తం. అలాంటి తరము వారు సంఘాల్లో ఏ కాలమున ఉంటే...

★ **ఆ కాలమున అన్యజనులనేకులు వచ్చి..... దేవుని మందిరమునకు..... వెళ్లుదము రండి, ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును, మనము ఆయన త్రోవలలో నడుచుకొందము అని చెప్పుకొందురు.**

పై లేఖనం మన ముందున్న తరము వారిలో నెరవేరినట్లు మన తరమునందు కూడా బహుబలంగా నెరవేరాలని దేవుని వేడుదాం. మన వేడుకోలును మన్నించే దేవునినే మనం కలిగున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'.

★ 'ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి'


S.M.B. CHURCH, VIZIANAGARAM
1910 - 2010
గౌ॥ శ్రీ బొత్స సత్యనారాయణ గారు
రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖామాత్యులు
SMB చర్చి బిల్డింగ్
శత వార్షికోత్సవములకు
తే 10-07-2010 దీ స్థిరవారం
ముఖ్య అతిధిగా విచ్చేయుచున్న
గౌ॥ శ్రీ బొత్స సత్యనారాయణ గారు
రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖామాత్యులు
హృదయపూర్వక
౫౨వ జన్మదిన శుభాకాంక్షలు
తెలుపుతూ...
'సంఘమిత్ర' ఆర్. ఎస్. జాన్
సెక్రటరీ S.M.B. చర్చ్,
విజయనగరం
సెల్ : 9440155007